# పసుపుమయం.. కొత్తగూడెం

సమస్యలను పట్టించుకోకుండా వాగ్దానాలు చేస్తూ ప్రభుత్వం పబ్బం గడుపుకుంటోందని, దానిని బయటపెట్టేందుకే సైకిల్ యాత్ర చేపట్టామని, దీనికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెదేపా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ప్రారంభించిన సైకిల్‌యాత్ర గ్రామగ్రామాన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సాగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో పలు ప్రాంతాల్లో ప్రసంగించిన నాయకులు కాంగ్రెస్ పార్టీ విధానాలను, హామీలను తూర్పారబట్టారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల బుచ్చయ్యచౌదరి, జిల్లా నాయకుడు నామ నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మినారాయణ, కోనేరు నాగేశ్వరరావు కాంగ్రెస్ చేస్తున్న పనుల్లోని అవకతవకలను ఎత్తిచూపారు. సింగరేణి కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, వృత్తిపన్ను విధించడం హేయమైన చర్యగా తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొత్తగూడెంలో ఆయన మాట్లాడుతూ తెదేపా పాలనలోకొస్తే సింగరేణీయుల డిమాండ్లన్నీ తీరుస్తామని హామీ ఇచ్చారు. *– కొత్తగూడెం టౌన్ – న్యూస్‌టుడే*



సైకిల్‌యాత్రలో తెదేపా నాయకులు తుమ్మల, నామా తదితరులు



ప్రసంగిస్తున్న నామా



పాల్వంచ ప్రధాన రహదారిలో తెదేపా నాయకుల సైకిల్ ర్యాలీ



కొత్తగూడెంలో తోటలో చర్చలు జరుపుతున్న తెదేపా నేతలు



నాయకులకు హారతి ఇస్తున్న మహిళలు



కొత్తగూడెం పట్టణంలో ఎక్కడ చూసినా పచ్చదనమే